


ప్రజాజ్యోతి

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

మంగళవారం 19 ఆగస్టు 2025 పేజీలు : 10


# బహుజనుల ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

??సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి

శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే

యూరియా కొనుగోలు చేయాలి

పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట

చర్యలుయూరియా, ఎరువుల లభ్యత

పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల



# జిల్లాలో యూరియాకు ఎలాంటి లోటు లేదు



వనపర్తి జిల్లాలో యూరియాకు గాని ఇతర ఎరువులకు గాని ఎలాంటి లోటు లేదని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తో కలిసి ఆయా జిల్లాల్లో పంటల సాగు, యూరియా లభ్యత పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈసారి ముందస్తు వర్షాలు పడటం ఆగస్టులో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు అన్ని రకాల పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం కలిగిందని ఈ నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు అందుబాటులో ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యూరియా విషయానికొస్తే భారతదేశానికి ఇతర దేశాల నుంచి రావాల్సిన యూరియా సకాలంలో రావడంలేదని అయినప్పటికిని తెలంగాణ రాష్ట్రంలో నిలువ ఉన్నటువంటి యూరియాను ఏ ఒక్కరైతుకు ఇబ్బందులు లేకుండా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.

# మినీ స్టేడియం నిర్మాణానికి తొలి అడుగు

-క్రీడా మైదానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని అధునాతన మినీ స్టేడియం నిర్మాణం చేసేందుకు మైదానంలో శిథిలావస్థకు చేరిన జూనియర్ కళాశాలతో పాటు మైదానం మధ్యలో ఉన్నటువంటి భవనాలను వెంటనే తొలగించి అన్ని వస్తువులు కూడిన మినీ స్టేడియం కావాలన్నా ఈ ప్రాంత ప్రజల కలను నిర్వహించేందుకు రాష్ట్ర పశు సంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించి శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చేందుకు తగు చర్యలు చేపట్టాలని మంత్రివాధిక శ్రీహరి అధికారులకు ఆదేశించారు. దీంతో సోమవారం ఉదయం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని నిరుపయోగంగా ఉన్న భవనాలను పరిశీలించారు. నూతన మినీ స్టేడియం నిర్మాణం కోసం ఎన్ని ఎకరాల స్థలం అవసరం ? ప్రస్తుతం మైదానం ఎన్ని ఎకరాలలో ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నూతన మినీ స్టేడియం మ్యాప్ ను పరిశీలించిన కలెక్టర్ ప్రస్తుతమున్న స్టేడియం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఇండోర్ స్టేడియం భవనాలను తొలగించే విషయమై జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనాలను కలెక్టర్ వర్షంలోనే పరిశీలించారు. జూనియర్ కళాశాలకు సంబంధించిన ఒక భవనం శిథిలావస్థకు చేరిందని, మరో భవనం బాగుందని డీ వై ఎస్ ఓ వెంకటేష్ కలెక్టర్ కు తెలపగా భవనాలను ఆమె చూశారు. జూనియర్ కళాశాల లో మొత్తం ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని కలెక్టర్ ప్రశ్నించగా 500 మంది విద్యార్థులు చదువుతున్నారని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. కొత్తగా కళాశాలలో



ఎలాంటి నిర్మాణ పనులు చేయించవద్దని ప్రిన్సిపల్ కు ఆమె తెలిపారు. జూనియర్,డిగ్రీ కళాశాలలను ప్రైవేట్ భవనాలకు షిఫ్ట్ చేయాల్సి వస్తుందని కలెక్టర్ సూచించడంతో జూనియర్ కళాశాలను సమీపంలోనే ఉన్న ఓ ప్రైవేట్ భవనంలోకి షిఫ్ట్ చేసేందుకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించినట్లు డీ వై ఎస్ ఓ కలెక్టర్ కు తెలిపారు. అలాగే డిగ్రీ కళాశాల ను కూడా ప్రైవేట్ భవనంలోకి మార్చాల్సి వస్తుందని అందుకు అనుకూలమైన భవనాన్ని చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మైదానంలో ఉన్న ఇండోర్ స్టేడియాన్ని కూడా ఆమె పరిశీలించారు. నూతన మినీ స్టేడియం నిర్మాణానికి ఉన్నత విద్యా శాఖ, క్రీడా శాఖ ఉన్నతాధికారుల సమన్వయం అవసరమని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో ఈ ప్రాంత ప్రజలు కలగంటున్న అధునాతన మినీ స్టేడియం నిర్మాణానికి తొలి అడుగు పడిందని క్రీడాప్రియులు, క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్,మున్సిపల్ కమిషనర్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ శేషగిరి,పీఆర్ డీఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులను తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐల్లో విద్యార్థుల నమోదుకు ప్రాధాన్యత ఇవ్వాలి

○ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, మన్ననూర్ లో ఉన్న ఐటీఐ,(ఏ.టీ.సీ) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాలను పెంచేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. విద్యార్థులు ఐటీఐలలో నమోదు చేసుకోవడాన్ని జిల్లా అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశం మందిరంలో ఐటిఐ లో ఖాళీల భర్తీకై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు పి అమరేందర్ దేవ సహాయం లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నమోదు అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలోని యువతను ఆ కోర్సులలో అధికారులు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..... అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరు, కల్వకుర్తి పట్టణంలోని ఐటీఐలలో 2025-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఐటీఐలు ఇప్పుడు టెక్నాలజీ హబ్లులుగా మారిపోయాయని, అత్యాధునిక మౌలిక వసతులు, ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీస్ సహకారం మరియు ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో తెలంగాణ యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లకు మంచి నైపుణ్య శిక్షణకు యువత నమోదు కావాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న రెండు ఐటీఐలలో ఒక్కో ఐటీఐల్లో కల్వకుర్తి, మన్ననూర్ ఏటీసీ



కోర్సులకు దరఖాస్తులు ఆన్లైన్లో కొనసాగుతున్నాయని, అదేవిధంగా ఐటిఐ కోర్సులకు కల్వకుర్తి ఐటిఐలో సీట్లు, మన్ననూరు ఐటీఐ ల్లో ఖాళీలు గా ఉన్న సీట్ల భర్తీ కోసం డిఆర్డిఏ, మెప్మా, స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించి గ్రామస్థాయి, పట్టణ స్థాయిలలో నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాల్లో పదో తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ పూర్తి చేసి ఖాళీగా ఉండే విద్యార్థులను గుర్తించి, ఐ టి ఐ లో నమోదు చేస్తే వారి అభ్యున్నతికి పాటు పడేలా కృషి చేసిన వారు అవుతారని తెలిపారు. ముఖ్యంగా వివిధ సంక్షేమ శాఖల అధికారులు జిల్లాలోని యువతీ, యువకులకు అవగాహన కల్పించి నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాల ని, ఐటిఐ లో నమోదు శాతం పెంచేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా యువతీ, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అడ్వాన్స్డ్ టెక్నాలజీ కోర్సుల్లో చేరి భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా టీ- జి.ఏ.టీ.ఈ వైస్ చైర్మన్, చంద్రశేఖర్ గౌడ్, జిల్లా కన్వీనర్ మన్ననూర్ ఐటీఐ ప్రిన్సిపల్ యస్ పి లక్ష్మన్ స్వామి, మెంబర్, ఐటీఐ కల్వకుర్తి ప్రిన్సిపల్ జి.జయమ్మ, జిల్లా ఉపాధి కల్పన అధికారి, మెంబర్ బి.రాఘవేంద్ర సింగ్, జిల్లా కార్మిక శాఖ అధికారి జె.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన నేషనల్ స్కూల్ ప్రహరీ గోడ



**నాగర్ కర్నూల్ (టౌన్) : 18 ఆగస్ట్ ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 24 వార్డులోని నేషనల్ హై స్కూల్ ప్రహరి గోడ ఆదివారం రాత్రి కురిసిన భారీవర్షానికి కొంతభాగం కూలిపోయింది. మిగతా భాగం కూడా బలహీనంగా ఉందడం తో అది కూడా పూర్తిగా కూలే అవకాశముంన్నందున ప్రమాదం తలెత్తకముందే సూచి బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాన్ని అరికట్టాలని ప్రజలు పట్టణ కోరుతున్నారు.

## ప్రజావాణి కి ఒకే ఒక దరఖాస్తు..




**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం అధికారులు నిర్వహించిన ప్రజావాణి కి ఒకే ఒక దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కళ్యాణి కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, మండల విద్యాశాఖ అధికారి బలరాం, అంగన్వాడి సూపర్వైజర్ గీత, సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద 5 గేట్లు ఓపెన్..

దిగివకు నీటి విడుదల..



**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లాలోని భారీ మధ్యతరః ప్రాజెక్ట్ అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద వరద నీరు ఎక్కువగా రావడంతో అధికారులు సోమవారం ఉదయం ఐదు గేట్లను ఓపెన్ చేసి దిగువకు నీటిని విడుదల చేశారు.గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టు దగ్గర 31 అడుగులకు నీరు చేరింది. మొత్తం 33 అడుగులకు గాను 31 ఫీట్ల వద్ద నీరు ఉన్నది. ఇన్ఫ్లో 1500 క్యూసెక్కుల నీరు ఉండగా ఔట్ ఫ్లో 1 500 క్యూసెక్కులు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 2.270 టిఎంసిలు ఉండగా ప్రస్తుతం నీటి నిలవ 2.2 టీఎంసీలు నీరు ఉన్నాయని అధికారులు తెలిపారు. చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ డ్యాం సందర్శించారు. ఏదైనా అవసరం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు చెప్పారు.

# దుందుభి నది, కేసరి సముద్రం అలుగును పరిశీలించిన కలెక్టర్





**నాగర్ కర్నూల్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని కేసరి సముద్రం చెరువును, సిర్సవాడ గ్రామ పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి నది ప్రవాహాన్ని పరిశీలించిన, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో చెరువు తూము, అలుగు పరిశీలించిన కలెక్టర్ ముంపు ప్రాంతాల వద్ద 24/7 సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎండాబెట్ల గ్రామం నుండి నాగర్ కర్నూల్ పట్టణానికి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. , పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు నిఘా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. . కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఏటువంటి ఇబ్బందులు తలెత్తితే వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ కోరారు. మత్స్యకారులు చెరువులోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటిమట్టాన్ని ప్రతిరోజూ పరిశీలించి నివేదిక ఇవ్వాలని నీటిపారుదల శాఖను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తాడూరు మండల పరిధిలోని సిర్సవాడ గ్రామ పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి నది ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు తమ సూచనలు జారీ చేశారు. సిర్సవాడ, మాదారం ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వానల నేపథ్యంలో ప్రాజెక్టులు చెరువులు నిండుకుండలా మారాయని ఉధృతంగా ప్రవహిస్తున్నందున ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కాకుండాచూస్తున్నామన్నారు. .ప్రమాదకరంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. రోడ్ల మీద నీరు పూర్తి స్థాయిలో తగ్గే వరకూ ప్రజలు బయటకు రాకూడదని, సహాయక చర్యల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సంగంబండ జలాశయంలోకి భారీ వరద ఉధృతి

*7 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్న అధికారులు*



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** ఎగువ కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తూ భారీగా వరద నీరు నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి వచ్చి చేరుతుండడంతో అప్రమత్తమైన ఇరిగేషన్ అధికారులు డిఈ సురేష్,ఏఈలు సంజీవ్, భానుచంద్ 7 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సంగంబండ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిలువ 3.317 టీఎంసీలు కాగా ప్రస్తుతం రిజర్వాయర్ లో 2.66 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి ఎగువ పెద్దవాగు నుండి 6000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో మూడు గేట్ల ద్వారా 6000 క్యూసెక్కుల వరదనీరు దిగువకు చేరుతుంది. ఎగువ పెద్దవాగు నుండి వస్తున్న వరద నీటిని అధికారులు ఏడు గేట్ల ద్వారా యధావిధిగా దిగువకు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ 7 గేట్లు ఎత్తడంతో సంగంబండ రిజర్వాయర్ కు పెద్ద ఎత్తున సందర్శకుల తాకిడి పెరిగింది. రిజర్వాయర్ దగ్గర యువకులు సెల్ఫీలు దిగుతూ ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. ఇదిలా ఉంటే సంగంబండ రిజర్వాయర్ 7 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నడంతో నేరేడగం, వర్కూర్, ఉజ్జల్లి తదితర గ్రామాల నుండి మక్తల్ పట్టణానికి వచ్చే పెద్దవాగు బ్రిడ్జిపై వరద ప్రవాహం పెరగడంతో రాకపోకలు నిలిచిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా డిఈ సురేష్ మాట్లాడుతూ సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ దిగువ పెద్దవాగు పరివాహ ప్రజలు ఎవరు కూడా వాగులోకి వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# నేరడగం,ఉజ్జల్లి గ్రామాల నుంచి మక్తల్ కు నిలిచిపోయిన రాకపోకలు




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సంగం బండ బాలెన్సింగ్ రిజర్వాయర్ కు ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రిజర్వాయర్ లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో అప్రమత్తమైన ఇరిగేషన్ అధికారులు 7 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తుండడంతో నేరేడగం,వర్కూర్, ఉజ్జల్లి తదితర గ్రామాల నుండి మక్తల్ పట్టణానికి వచ్చే పెద్దవాగు బ్రిడ్జిపై వరద ప్రవాహం పెరగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఉదయం మక్తల్ పట్టణానికి వచ్చి తమ పనులు ముగించుకొని గ్రామాలకు వెళ్దామని లోపు బ్రిడ్జి పై వరద ప్రవాహం పెరగడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జిపై భారీగా వరద ప్రవాహం ఉన్నందున రెవిన్యూ సిబ్బంది, మక్తల్, మాగనూరు పోలీసులు ఎవరు కూడా బ్రిడ్జి పైపు వెళ్లకుండా దారిపై ట్రాక్టర్లను అడ్డంగా పెట్టి పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## వికసించిన బ్రహ్మ కమలాలు..



**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా జ్యోతి** బ్రహ్మ కమలాలు ప్రతి సంవత్సరం ఆషాడ మాసములో వికసిస్తాయి. అయితే ఒకే సంవత్సరంలో ఐదుసార్లు బ్రహ్మ కమలము వికసించడం ఇదే మొదటిసారి. లతా గోవిందరావు నివాసంలో సోమవారం బ్రహ్మ కమల పువ్వులు వికసించాయి. ఇంటి ముందు ఏర్పాటు చేసుకున్న బ్రహ్మ కమలం చెట్టుకు ప్రతిసారి 10 15 పూలు వికసించడం జరుగుతుందని వారు తెలిపారు. బ్రహ్మ కమలం పూలు వివిధ దేవుళ్ళకు ప్రీతికరమైనవి.

## మృతురాలి కుటుంబానికి మేఘన్న చేయూత



**పెబ్బేరు ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని బూడిదపాడు గ్రామానికి చెందిన గూడెం గోవిందమ్మ అనారోగ్యంతో ఆదివారం మరణించారు.ఈ విషయాన్ని బూడిదపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా మేఘన్న చేయూత సహాయం ద్వారా మృతురాలి కుటుంబానికి రూ,5000 వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, తిరుపతయ్య, మండ్ల ఆంజనేయులు, మండ్ల శంకర్ చేతుల మీదగా అందజేశారు.

## కర్ని వెళ్ళే దారిలో రాకపోకలను నిలిపివేయండి

*-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్*



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మోస్తారు వర్షాలకు నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కర్ని గ్రామ చెరువు అలుగు పారుతుండడంతో గ్రామానికి వెళ్లే దారి ఉన్న కల్వర్టు పై ప్రవహిస్తున్న వరద ఉధృతి తగ్గే వరకు ప్రజల రాకపోకలను నిలిపి వేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం మక్తల్ మండలంలోని కర్ని గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టుపై పారుతున్న వరద నీటి ప్రవాహాన్ని కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలసి ఆమె పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో కర్నీ గ్రామానికి ఎగువ ప్రాంతంలో ఉన్న టేకుల పల్లి, రుద్ర సముద్రం, గొల్ల పల్లి గ్రామాల చెరువులు కర్నీ గ్రామ కల్వర్టుపై కి చేరి మోకాళ్ళ లోతు వరకు ఉధృతంగా పారుతోందని, ఇలాంటి సమయంలో అటు వైపు ఉన్న గ్రామాల ప్రజలు ఇటు ( మక్తల్) వైపు రావడం ప్రమాదకరమని కలెక్టర్ తెలిపారు. కల్వర్టుకు రెండు వైపుల సిబ్బందిని ఉంచి ప్రజల రాకపోకలను నిలిపి వేయాలని ఎంపీడీఓ రమేష్ ను ఆదేశించారు. విద్యార్థులు, వృద్ధులు వాగు దాటే ప్రయత్నం చేస్తుంటారని ఎట్టి పరిస్థితుల్లో అలా జరగడానికి వీల్లేదని ఆమె తేల్చి చెప్పారు. అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్ లకు కలెక్టర్ సూచించారు.

# బహుజనుల ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

??సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు, ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ నగరం పద్మావతి కాలనీ, గ్రీన్ బెల్ట్ లో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్‌పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు తొలి బహుజన రాజు అని ఆయన చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు. జమీందార్లు, జాగీర్దార్ల అరాచకాలను సహించలేక కదువు మండి కత్తి పట్టిన వీరుడు పాపన్న గౌడ్ అని ఆయన చెప్పారు. దక్షిణాదిన భూస్వామ్య, దోపిడీ వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత, బహుజన, మైనార్టీలతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించారని, అందుకే మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ సమకాలికుడిగా పాపన్నను చెబుతారని ఆయన తెలిపారు. బహుజన కులాలను ఏకం చేసి గెరిల్లా సైన్యాన్ని తయారు చేసుకొని జమీందారుల ఆస్తులను కొల్లగొట్టి పేద ప్రజలకు పంచిపెట్టాడన్నారు. తన సైన్యం ద్వారా చిన్న చిన్న సంస్థానాలను ఆక్రమించుకుంటూ, తన సొంత ఊరు ఖిలాషాపూర్‌ను రాజధానిగా చేసుకుని, 1675లో సర్వాయిపేట కేంద్రంగా తన రాజ్యాన్ని స్థాపించాడన్నారు. ఆ తర్వాత ఎన్నో ప్రాంతాలను తన ఆధీనంలోకి తెచ్చుకున్న పాపన్న, ఔరంగజేబు మరణానంతరం మొఘల్ రాజు బహదూర్ షా పాపన్నను స్వయం పాలకునిగా సంధికి ఆహ్వానించి కొంత కప్పం చెల్లించి గోల్కొండ కోటకు రాజుగా కొనసాగవచ్చని బహదూర్ షా ప్రతిపాదన చేశాడని, దానికి అంగీకరించిన పాపన్న, మొఘల్ గోల్కొండ కోటపై బహుజనుల జెండాను ఎగురవేశాడని చెప్పారు. అయితే ఇది నచ్చని జమీందార్లు, దేశముఖ్‌లు, జాగీర్దార్లు పాపన్న పరిపాలనలో తాము కొనసాగలేమని, ఆయనను పదవి నుంచి తప్పించాలని బహదూర్ షాను వేడుకోవడంతో పాపన్నను బంధించి తేవాలని ఆయన సైన్యాన్ని ఆదేశించారు. మొఘల్ సైన్యం పెద్ద ఎత్తున పాపన్నపై మూకుమ్మడిగా దాడికి దిగగా, పాపన్న తీవ్రంగా గాయపడి కొన్నిరోజుల అజ్ఞాత జీవితం గడిపారని, ఆయన మరణంపై వివిధ కథలు ప్రచారంలో ఉన్నా ఆయన ఒక యోధుడిగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు. నిజాం పాలకులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషి చేశారని, ఆయన బాటలో బహుజనులు, గౌడ కులస్తులు నడవాలని పిలుపునిచ్చారు, సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. పాపన్న గౌడ్ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా ఉండేలా ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో శంకుస్థాపన చేసుకుంటున్నామని, తెలంగాణ లో ప్రతి గ్రామ గ్రామాన ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసి ఆయన చరిత్ర భవిష్యత్ సమాజానికి తెలిసేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమ ను స్ఫూర్తిగా తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని కొనియాడారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగలాయిలు, శిస్తుల రూపంలో పన్నుల వసూళ్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజె బెనహర్, బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ ఇందిర, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నర్వ లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి జయంతి



**నర్వ ఆగస్టు 18 ప్రజాజ్యోతి** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి జయంతిని సోమవారం నర్వ లో ఆయన అభిమానులు, నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం ముందు దయాకర్‌రెడ్డి చిత్రపటానికి వీరభిమాని జగన్మోహన్ రెడ్డి, తదితరులు లు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధితో పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దయాకర్‌రెడ్డి అభిమానులు శ్రీనివాస్ రావు, ఖజా,వెంకట్ రాంరెడ్డి, ఆంజనేయులు, నర్సింహా, మల్లేష్ యాదవ్, రాజు, గుడిసె వెంకటయ్య, అయ్యన్న, లక్కర్ దొడ్డి వెంకటయ్య, వెంకప్ప, నర్సింహా రెడ్డి, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ కళాశాలలో ఇంటర్ విద్యార్థి అదృశ్యం..

**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని డోకూరు గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ కళాశాలలో ఇంటర్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన ఆదివారం చోటు చేసుకున్నది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కళాశాలలో ఇంటర్ చదువుతున్న అక్షిత అనే విద్యార్థిని ఆదివారం నుంచి కనిపించకపోవడంతో కళాశాల ప్రిన్సిపల్ అనురాధ దేవరకద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగన్న సోమవారం విలేకరులకు తెలిపారు. అదృశ్యమైన ఇంటర్ విద్యార్థి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు.

## నియోజకవర్గానికి ఐటీఐ (ఏటీసీని) మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..

ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా జ్యోతి** విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీకి అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలకు ఏఐ టెక్నాలజీ జోడించి అధునాతన సాంకేతికతతో ఏటీసీ ( అడ్వాన్స్?డ్? టెక్నాలజీ సెంటర్?)లుగా అప్?గ్రేడ్? చేసింది. అందులో భాగంగా సోమవారం దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం పల్లమరి వద్ద 45 కోట్ల రూపాయలతో ఏటీసీని మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) రాష్ట్ర అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తేనున్నాయని ఆయన మారిపోయిందని ఆయన తెలిపారు. అన్ని రంగాల్లోనూ మార్పులు వచ్చాయని ఆయన అన్నారు. ఇప్పుడున్న పారిశ్రామిక అవసరాలకు తగ్గ పరిజ్ఞానాలను, ఏఐ టెక్నాలజీని యువతకు నేర్పితేనే వారికి ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఆ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలను ఏటీసీ లుగా అప్గ్రేడ్ చేసిందని ఆయన వెల్లడించారు.

## ఆర్థిక మోసం నేరాలకు పాల్పడితే ఎలాంటి వారైనా చర్యలు తప్పవు..!

- ఆర్థిక నేరం మోసం కేసులో గోనూరు రమేష్ అరెస్ట్ రిమాండ్
- వనపర్తి సీఐ కృష్ణయ్య

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** బ్యాంకులను మోసం చేసి కోట్ల రూపాయల రుణం పొంది ఆర్థిక నేరానికి పాల్పడిన కేసులో నిందితులకు లబ్ధి చేకూర్చాలని చేసిన కుట్రలో భాగస్వామ్యం ఉండటంతో ఓ వ్యక్తిని వనపర్తి పోలీసులు అరెస్ట్ కుట్ర పూరితంగా వ్యవహరించినందుకు నిందితుడైన వనపర్తి పట్టణ వాసి గోనూర్ రమేష్ ను సోమవారం రోజు వనపర్తి పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేసి బ్యాంకులను మోసం రాకేష్ కు సహకరించడం కోసం గోనూర్ రమేష్ ఏజిపిఏ చేసుకున్నట్లు గుర్తించామని సీఐ తెలిపారు. రాకేష్ చేసిన ఆర్థిక నేరంలో గోనూరు రమేష్ కుట్రలో భాగస్వామ్యం ఉందని విచారణలో తేలినందున అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ చేశామని అన్నారు. ప్రభుత్వ సంస్థలు లేదా ప్రైవేటు సంస్థలను వ్యక్తులను ఉద్దేశపూర్వకంగా కుట్రచేసి మోసం చేస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# జిల్లాలో యూరియాకు ఎలాంటి లోటు లేదు

**– అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య**

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలో యూరియాకు గాని ఇతర ఎరువులకు గాని ఎలాంటి లోటు లేదని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తో కలిసి ఆయా జిల్లాల్లో పంటల సాగు, యూరియా లభ్యత పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈసారి ముందస్తు వర్షాలు పడటం ఆగస్టులో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు అన్ని రకాల పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం కలిగిందని ఈ నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు అందుబాటులో ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యూరియా విషయానికొస్తే భారతదేశానికి ఇతర దేశాల నుంచి రావాల్సిన యూరియా సకాలంలో రావడంలేదని అయినప్పటికిని తెలంగాణ రాష్ట్రంలో నిలువ ఉన్నటువంటి యూరియాను ఏ ఒక్క రైతుకు ఇబ్బందులు లేకుండా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. రైతులకు అవసరమైనటువంటి పంట పెట్టుబడి సహాయం రైతు భరోసా కింద సకాలంలో ఇవ్వడం జరిగిందని అదేవిధంగా రుణాలు అందించడం, విస్తారంగా వర్షాలు కురుస్తుండటం వంటి అనేక అంశాలు సానుకూలంగా ఉన్నాయని, యూరియా విషయంలో రైతులు ఇబ్బంది పడడానికి వీలులేదని తెలియజేశారు. జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఎరువులు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు ఏ మండలంలో రైతులకు యూరియా అవసరం ఉందో అట్టి మండలానికి వెంటనే యూరియా పంపించి సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ యూరియా ఇండస్ట్రీలకు గాని ఇతర రాష్ట్రాలకు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలు, సొసైటీ వద్ద ఉన్న నిల్వలు తనిఖీ చేస్తూ రైతుల వివరాలు తెలుసుకొని అనుమానం వస్తె సమగ్ర వివరాలు సేకరించాలని సూచించారు. సాధారణ యూరియా కు బదులుగా నానో యూరియా, నానో ఎరువుల వాడకం వల్ల కూడా రైతులకు అధిక దిగుబడి వస్తుందని అందువల్ల నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్



లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్ పంటకు 16780 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా ఆగస్టు మాసం వరకు 10,209 మెట్రిక్ టన్నుల యూరియా వాడకం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం వనపర్తి జిల్లాకు 19 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించడం జరిగిందని నేటి వరకు జిల్లాలో 12845 మెట్రిక్ టన్నుల యూరియా వాడకం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 2538 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఇందులో అత్యధికంగా డీలర్ల వద్ద 1526 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. యురియతో పాటు ఇతర క్యాంప్లెక్స్ ఎరువులు, డి. ఎ .పి తదితర ఎరువులు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. యూరియాతో పాటు ఫర్టిలైజర్ కొనాలని ఎవరైనా డీలర్లు రైతుకు వత్తిడి చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో యూరియా సమస్యలపై వెంటనే స్పందించేందుకు  కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎరువుల విషయంలో ఏమైనా సమస్యలు వస్తే 8977756114 మండల వ్యవసాయ అధికారి భాస్కర్ రెడ్డి నెంబర్ కు ఫిర్యాదు చేయాల్సిందిగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు కంట్రోల్ రూమ్ కి అందలేదని తెలిపారు. రానున్న మూడు నాలుగు రోజుల్లో జిల్లాకు మరో 1500 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతుందనీ కాబట్టి జిల్లాలో ఎరువులకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలియజేశారు. వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఎ.డి. ఎ లు, మార్కెటి శాఖ అధికారి, కో ఆపరేటివ్ అధికారి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# ప్రజావాణికి వచ్చిన పిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు**

**గద్వాల ఆగస్టు 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ప్రజావాణి కార్యక్రమంలో 10 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు స్వీకరించారు. ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి కృషి చెయ్యడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి10 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు



పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. సోమవారం వచ్చిన పిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి-05, భర్తల వేధింపులకు సంబంధించి-02, ద్విచక్ర వాహనం మిస్సింగ్ గురించి-01,ఇతర అంశాలకు సంబంధించి-02, పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతిని ఘనంగా జరిపారు

పెబ్బేరు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):మండల గౌడ సంఘం




ఆధ్వర్యంలో సోమవారం రోజు సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతిని కార్యక్రమాన్ని  మండల గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితమే విరోచిత పోరాటం చేసి తెలంగాణ బహుజన తెలంగాణ బహుజన పోరాటయోధుడు యోధుడు అణగారిన పేద బడుగు వర్గాలపై నవాబులు యల్మా దొరలు  చేస్తున్న అరాచకాలపై పోరాటం చేసిన మహా వీరుడు అగ్రవర్ణాలే రాజ్యపాలన ఎందుకు చేయాలి అనే సంకల్పంతో మన రాజ్యాన్ని మనమే ఏలుకుందాం అన్ని వర్గాల ప్రజలను సమకూర్చి 12వేల సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని తెలంగాణ కోటపై బహుజనుల రాజ్యము ఏర్పాటు చేశారు. కనుక బడుగు వర్గాలందరూ సర్దార్ సర్వాయి పాపన్న  స్ఫూర్తిని తీసుకొని పోరాటం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం అయినది. ఈ కార్యక్రమంలో అక్కి శ్రీనివాస్ గౌడ్,ఎస్ రామన్ గౌడ్, జి వెంకటేశ్వర్ గౌడ్( ఎన్ ఆర్ జీ) రాఘవేందర్ గౌడ్,జి నరసింహ గౌడ్, జనార్దన్ గౌడ్, మహేందర్ గౌడ్,బసవరాజ్ గౌడ్, రంగస్వామి గౌడ్,సురేందర్ గౌడ్, నీరుగంటి వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రమేష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, మోహన్ గౌడ్,ఉమేష్ గౌడ్,శివశంకర్ గౌడ్,పి వెంకటేశ్వర్ గౌడ్,శేఖర్ గౌడ్ కృష్ణ గౌడ్,రామన్ గౌడ్,వెంకటయ్య గౌడ్,సాయి గౌడ్, బత్తుల అనిల్ కుమార్ గౌడ్, గుంట్రాతి రాకేష్ గౌడ్, గుంట్రాతి బాలా గౌడ్,బాధగొని కళ్యాణ్ గౌడ్, అల్వాల ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి



**మహబూబ్ నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, నానో యూరియా వలన రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ సూచించారు. నానో యూరియా పై  వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నానో యూరియా వలన రైతులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. భూమి ని కాపాడుకోవచ్చునని అన్నారు. నానో పద్దతి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని అన్నారు. నేల సారాన్ని కాపాడుకోవచ్చునని అన్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని సూచించారు. పంటలకు సమయానికి అవసరమైన పోషకాలు అందించాలని సూచించారు. పర్యావరణం కు మేలు చేస్తుందని అన్నారు. నానో యూరియా, తెలుసుకోవాలని సూచించారు. రైతులు సుస్థిర వ్యవసాయం వైపు ముందుకు సాగేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# సి పి ఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న మహాధర్నా..

**పి ఆర్ టి యు టి ఎస్ గోడ పత్రిక ఆవిష్కరణ..**

**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా జ్యోతి** ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఆశనిపాతంగా మారిన సి పి ఎస్ ను రద్దు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ డిమాండ్ చేసింది. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో ఇందిర పార్క్ వద్ద నిర్వహిస్తున్న మహా ధర్నాకు సంబంధించిన గోడ పత్రికను సోమవారం దేవరకద్ర మండల విద్యాధికారి పి.బలరాం, దేవరకద్ర, కోయిల్ సాగర్ స్కూల్ కాంప్లెక్స్ జి హెచ్ యం లు కె.నాగేంద్రమ్మ, రమేశ్ కుమార్, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు నేతలు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి,



పి ఆర్ టి యు రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు సి పి ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న మహా ధర్నా లో ఉపాధ్యాయులందరూ విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సి పి ఎస్ అంతం, పి ఆర్ టి యు పంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సలాం, పవన్ కుమార్, ఆంజనేయులు, సుదర్శన్ గౌడ్, దివ్య భారతి, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరపు లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి**

**జిల్లా ఎస్పీ డి. జానకి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి)ఆగస్టు 18:** ఎడతెరపు లేకుండా అకాల వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ప్రమాదాలు ఉన్నచోట పోలీస్ వ్యవస్థ ప్రజలకు ముందుగా వివరించాలని అన్నారు. సోమవారం నాడు ఆమె మాట్లాడుతూ జిల్లా లో వాగులు ఉధృతంగా ప్రవహిస్తునందున ఏ ఆపద వచ్చిన వెంటనే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్-100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659360 కు సమాచారం అందించాలన్నారు.నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాల వల్ల ఏ ప్రమాదం సంభవించిన వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందించాలని, ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను సిబ్బందిని సిద్ధం చేశామని అన్నారు.వర్షాల వల్ల ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని, రహదారులపై గాని, ఇతర ప్రదేశాలలో గాని సమస్యలు తలెత్తిన వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రెవెన్యూ. ఇరిగేషన్. పంచాయతీ.విద్యుత్ ఆర్ఎంబి వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వర్షాల వల్ల కలిగే ప్రమాదాలపై తక్షణ స్పందన కలిగే విధంగా పోలీస్ అధికారులను సిద్ధం చేశామని తెలిపారు.వాగులు చెరువులు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గొర్రెలు పశువులు కాపరులు వాగులు వంకల వైపు వెళ్లరాదని గ్రామాలలో ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు గస్తీ పోలీసులను అప్రమత్తంగా ఉండేలా ఆదేశించామని తెలిపారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్-100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659360 కు సమాచారం అందించగలరు. పోలీస్ శాఖ తక్షణ సహాయక రక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలి:వర్షానికి తడిసిన విద్యుత్ స్థంబాలను గోడలను తాకరాదు వాటికి కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉంటుంది.ఇనుప వైర్లపై బట్టలు ఆరబెట్టరాదు.ఇంటి పైకప్పు ఇనుప రేకులను తాకరాదు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, మట్టి గోడల ఇండ్లలో ఉండరాదు.రైతులు బావులు బోర్ల వద్ద స్టార్టర్ బాక్స్ లు ఫ్యూజ్ బాక్స్ లను తాకరాదు. వరద నీటితో చెరువులు నిండిపోవడం వల్ల చెరువు కట్టలు తెగిపోవచ్చు. అప్రమత్తంగా ఉండండి.చిన్నపిల్లలు ఈత రాని వారు చెరువుల్లో ఈతకు లేదా చేపల వేటకు వెళ్ళరాదు.వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలి. వర్షం వల్ల రహదారులు దెబ్బతిన్న గుంతలు ప్రమాదకరంగా మారవచ్చు.డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ తెరిచి ఉండే అవకాశం ఉంది, జాగ్రత్తగా నడవండి.వర్షాల కారణంగా కల్వర్టులు, చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తే వాహనాలతో దాటకండి. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దు అని తెలిపారు.

## రామాంతాపూర్ ఘటన బాధితులకు అండగా ఉంటామన్న ప్రభుత్వం

**హైదరాబాద్ :** నగరంలోని రామాంతాపూర్‌లో కృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకల్లో కరెంట్ షాక్ కొట్టి చనిపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతుల సంఖ్య ఆరుకు చేరుకుంది. రథానికి కరెంట్ తీగలు తగిలి విద్యుత్ షాక్‌తో చనిపోయిన వారి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. రామాంతాపూర్ ఘటనలో మృతుల కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం గాంధీ ఆసుపత్రికి వెళ్లిన శ్రీధర్ బాబు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబాలకు అండగా ఉంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. రామంతాపూర్ ప్రాంతంలో జరిగిన విద్యుత్ షాక్ ఘటనపై రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ స్పందించారు. సోమవారం ఉదయం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. సీఎండీ ముషారఫ్ స్థానికులతో మాట్లాడి, ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు సేకరించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన, అక్కడి పరిస్థితులను చూసి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. "ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమే. చాలా రోజులుగా విద్యుత్ వైర్లు అస్తవ్యస్తంగా, ఎలక్ట్రిక్ పోల్స్ హఠాత్తుగా పడిపోతున్నాయని ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదులు చేశాం. కానీ ఎవరూ పట్టించుకోలేదు. ఆ నిర్లక్ష్యమే ఇవాళ అయిదుగురు ప్రాణాలను బలితీసుకుంది," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామంతపూర్ వాసులు సీఎండీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ మేలుకోవాలి,"

## లోకల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**తెలంగాణకు కెసిఆర్ పాలననే శ్రీరామరక్ష**

**అచ్చంపేట ఇంచార్జ్ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చారగొండ,వంగూరు మండలాల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అచ్చంపేట సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిఅన్నారు. అచ్చంపేట బి ఆర్ ఎస్ పార్టీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలోని చారగొండ మండల కేంద్రంలోని కె ఆర్ కె గార్డెన్స్ లో , వంగూర్ మండలం రాయల్ ఫంక్షన్ హాల్ లో మండల బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి , కల్వకుర్తి మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్ ,సీనియర్ నాయకులు పోకల మనోహర్ ,వెల్దండ పిఎసిఎస్ ఛైర్మన్ జూపల్లి భాస్కర్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గారు మాట్లాడుతూఅచ్చంపేట నియోజకవర్గ బి బి ఆర్ ఎస్ పార్టీ సమన్వయకర్తగా చారగొండ మండలంలో ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటా ఉంటానని ఆయన భరోసా కల్పించారు. రాబోయే రోజుల్లో చారగొండ, వంగూర్ మండలాల్లో,గ్రామాల పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుస్తానన్నారు. ఏమైనాసమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. అయితే పార్టీలో వ్యక్తులు వస్తుంటారు పోతుంటారు, పార్టీలు మాత్రం శాశ్వతంగా ఉంటాయన్నారు. పార్టీను కాపాడే శక్తి ఒకే కార్యకర్తలకు మాత్రమే ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు కాగా తెలంగాణ రాష్ట్రంలో అచ్చంపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఒక బలమైన సంకేతం ఇవ్వాలన్నారు, అందరూ సమన్వయంతో వుండండి, ప్రలోభాలకు లొంగకుండా పార్టీ కోసం నిబద్ధత పని చేయండి, పార్టీలో మంచి గుర్తింపు ఉంటుంది అని అన్నారు వంగూర్ మండలం ముఖ్యమంత్రి స్వంత మండలం కాబట్టి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వేధింపులకు గురిచేసే అవకాశం ఉంది అందరూ జాగ్రత్తగా ఉండండి హితవు పలికారు. వంగూర్ మండలంలో అందరం సమిష్టిగా పని చేసి జడ్పిటిసి,ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకుందాం అని అన్నారు ఈరోజు నుండి అచ్చంపేట నియోజకవర్గంలో అన్ని మండలాల వారీగా పార్టీ కార్యకర్తల మీటింగ్లు పెడుతున్నాము కార్యకర్తలకు బరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 20 నెలలుఅవుతుంది,అధికారంలోకి రావడం కోసం తమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను,420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. తెలంగాణకు కేసీఆర్ పాలననే శ్రీరామరక్షగా నిలుస్తోందని జోష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోకల మనోహర్, అచ్చంపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఉద్యమ నాయకుడు ఎడ్ల నరసింహ గౌడ్. చారగొండ, వంగూర్ మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి



**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి**

**పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలుయూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**

**మహబూబ్ నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామకృష్ణా రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్ధవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి శంకరాచారి, పరిశ్రమల శాఖ జి.ఎం. ప్రతాప్ రెడ్డి, మార్కెటింగ్ అధికారిని బాలమణి, సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**– ప్రజావాణికి 82 ఫిర్యాదులు**



**మహబూబ్ నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు గురుకుల విద్యా సంస్థలు,హాస్టళు తనిఖీ చేయాలి రెసిడెన్షియల్ పాఠశాలలు, కె. జి. బి.వి.లు, సంక్షేమ హాస్టళ్లు మండల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన వాటిని తనిఖీ చేసి "విద్యా ఐ" అప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ మండల ప్రత్యేక అధికారులు,జిల్లా అధికారులు కేటాయించిన హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, కె.జీ.బి.వి.లు తనిఖీ చేసి సమస్యలను గుర్తిస్తే రిపేర్, మౌలిక వసతులు, అత్యవసర పనులను వెంటనే అంచనా వేసి మంజూరు తీసుకొని పనులు చేయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ లు తనిఖీ చేపట్టకపోవడం పట్ల కల్జెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి వారికి షోకాజ్ జారీ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు పి.ఏం.ఏ.వై సర్వే చేసి అప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాధాన్యత గా బావించి ప్రతి పంచాయతీ కార్యదర్శి ప్రతి రోజు 10 ఇండ్లు చేయాలని, అప్పుడే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ మంజూరు అవుతుందని తెలిపారు. 5 శాతం కంటే తక్కువ సర్వే చేసి అప్లోడ్ చేసిన పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి. ఓ లు, ఈ అంశంపై ప్రతేక దృష్టి సారించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనలు వర్షాలు పడుతున్నందున అనుసరించి మండల ప్రత్యేక అధికారులు, ఏం.పి.డి.ఓ లు, తహశీల్దార్ లు, జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు మండలం శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉన్నందున వాటిని కూల్చి వేయాలని ఆదేశించారు. రోడ్లపై చెరువులు, కుంటలు నిండి రోడ్లు పై ప్రవహిస్తే బారికెడింగ్ పెట్టి ట్రాఫిక్ డైవర్ట్ చేయాలని, రోడ్లు, చెరువులు గండి పడిన తక్షణ మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, జడ్ పి సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి ఆర్.డి.ఓ నర్సింహులు, గృహ నిర్మాణ శాఖ పి డి. వైద్యం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కృత్రిమ కొరత తలెత్తకుండా జాగ్రత్త వహించాలి





:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల ఆగస్టు18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**యూరియా నిల్వను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,రైతులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన ఎరువులను అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఐజా రోడ్డు కొండపల్లి సమీపంలో ఉన్న సి.ఐ.ఎల్.ప్రైవేట్ లిమిటెడ్ యూరియా గోడౌన్ ను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గోదాములో నిల్వ ఉన్న యూరియా బస్తాలను పరిశీలించారు.రైతులకు ఎరువులు సమయానికి అందేలా గోదాల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదని స్పష్టం చేశారు.గోదాంలలో నిల్వ ఉంచిన ఎరువులను కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పంపిణీ చేయాలని అన్నారు.వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.యూరియా కోసం రైతులకు ఇబ్బంది పడకుండా చూడాలని, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యూరియాను సకాలంలో అందించాలన్నారు. యూరియా స్టాక్‌ను ప్రభుత్వ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లతో పాటు ప్రైవేట్ డీలర్ల ద్వారా కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.రైతులు తమ అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాల్సిందిగా ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.జిల్లాలో యూరియా కృత్రిమ కొరత తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏడీఏ సంగీత లక్ష్మి,మండల వ్యవసాయాధికారి ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు విక్రయిస్తే డీలర్ల పై చర్యలు తప్పవు

యూరియా సరఫరా సమస్య లేకుండా చూడాలి

రోజువారీ యూరియా నిల్వలపై అధికారుల పటిష్ట పర్యవేక్షణ ఉండాలి,

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి)** సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్సు హాల్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో మాట్లాడుతూ.... జిల్లాలో రైతాంగానికి ఎక్కడ యూరియా సమస్య తలెత్తకుండా,ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా నిలువలనునమోదు చేయాలని, రైతులకు అవసరమైన యూరియా సరఫరాను అందించేందుకు అధికారులు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని సూచించారు. యూరియా సరఫరాలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెద్ద రైతుల అవసరాలకు విడతల వారిగా సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, అన్ని శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పరిచి అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, మధ్య అక్రమ రవాణా అడ్డుకునేలా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధిక ధరలకు విక్రయించే లేదా ఇతర ఉత్పత్తులతో కట్టిపెట్టే ప్రైవేట్ డీలర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు సబ్సిడీ యూరియా మళ్లించే అవకాశమున్న యూనిట్లపై తనిఖీలు చేసి, వారి ఉత్పత్తి గణాంకాలు, బిల్లులు సరిపోల్చి, ఏమైనా పెద్ద వ్యత్యాసం ఉంటే డీలర్ మరియు యూనిట్‌పై కేసులు నమోదు చేయాలని అన్నారు. యూరియా వినియోగాన్ని సమీక్షించేందుకు ప్రతి నెల రైతుల యూరియా కొనుగోలులకు ప్రాధాన్యత అనుగుణంగా, కొనుగోలుదారులు, తరచుగా కొనేవారు, అధికంగా అమ్మిన రిటైలర్ల వివరాలను తనిఖీ చేయాలని, రైతులకు యూరియాను మితంగా ఉపయోగించాలనీ, నానో యూరియా, , కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్, బయో-ఫెర్టిలైజర్స్ వంటివి వినియోగించమని ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, మండలాల వారీగా అధికారులు స్వయంగా పర్యవేక్షించి, వ్యవసాయశాఖ, పోలీస్, సహకార సంస్థలతో సమన్వయం చేసి పారదర్శకంగా పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. ప్రస్తుతం రైతుల వ్యవసాయ పంటలకు అనుగుణంగా యూరియా సరఫరాను కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. యూరియా సరఫరా పంటవేసిన ప్రతి రైతుకు చేరేవరకు కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, డివిజన్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, పరమేశ్వర్ రెడ్డి, డీలర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులు పరిష్కరించడంలో వేగం పెంచాలి

– అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** భూభారతి చట్టం 2025 ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడంలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ తహసిల్దార్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారిగా ఉన్న పెండింగ్ దరఖాస్తులు, గత వారం రోజుల్లో పరిష్కరించిన దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించారు. వచ్చిన దరఖాస్తులను పరీక్షించి త్వరగా పరిష్కరించాలని, ఆర్డీఓ, కలెక్టర్ లాగిన్ కు పాటించాల్సిన దరఖాస్తులు తగిన నివేదికలతో త్వరగా పంపించాలని ఆదేశించారు. పెండింగ్ మ్యుటేషన్, సక్సేషన్ దరఖాస్తులకు నిబంధనల ప్రకారం రుసుము కట్టించుకొని ఆమోదం తెలపాలని సూచించారు. తిరస్కరించాల్సిన దరఖాస్తులకు తగిన కారణాలతో నివేదిక సిద్ధం చేసుకోవాలని, కలెక్టర్ ఆమోదం తర్వాత నే తగిన కారణాలతో తిరస్కారానికి సి.సి. ఎల్. ఎ కు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులు ఆమోదించాల్సినవి, తిరస్కరించాల్సినవి కారణాలతో సహా సిద్ధం చేసుకోని పెట్టుకోవాలని ఆదేశించారు. డిస్పోజల్ శాతం తక్కువ ఉన్న తహశీల్దార్ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఆమోదించడం కానీ తగిన కారణాలతో తిరస్కరించడం కానీ జరగాలని, పెండింగ్ పెట్టుకుంటే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, డి. సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, కలెక్టర్ ఎ. ఒ భాను ప్రకాష్, అందరూ తహశీల్దార్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హౌస్ అరెస్ట్

**అదిలాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబుని ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు పోలీసులు. మరోవక్క జిల్లాలోని బీజేపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. కాగజ్ నగర్ లో పలువురిని అరెస్టు చేసి కేరమెరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిర్పూర్ నియోజకవర్గంలోని పోడు భూములు సాగు చేసే రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రశ్నించే గొంతును ప్రజలకు మద్దతుగా నేడు కాగజ్ నగర్ అటవీ డివిజన్ కార్యాలయం ముట్టడికి ఎమ్మెల్యే హరీష్ బాబు పిలుపునివ్వడంతో నేడు సోమవారం ఉదయం 5 గంటలకు అరెస్ట్ చేసి కెరమెరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇలా అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని బిజెపి నాయకులు అన్నారు. అరెస్టైన వారిలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు దోని శ్రీశైలం, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యక్రమ కోఆర్డినేటర్ గోలెం వెంకటేశం, బిజెపి సీనియర్ నాయకులు బిజెపి సీనియర్ నాయకులు సిందం శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి సమీర్ గుప్తా జిల్లా కౌన్సిల్ సభ్యులు వికాస్ గారామి పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్ తదితరులు ఉన్నారు.

# కాలూరు గ్రామానికి చెందిన పెబ్బేటి నారాయణ రెడ్డిని పరామర్శించిన మంత్రివర్యులు,

**చిన్నంబావి మండలం, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండలం, పరిధిలోని కాలూరు గ్రామానికి చెందిన శ్రీశైలం నిర్వాసితుడు, గౌరవ అధ్యక్షులు పెబ్బేటి నారాయణ రెడ్డి గారు ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. సుమారు 20 రోజుల క్రితం లక్ష్మీపల్లి స్టేజి సమీపంలో బైక్ స్లిప్ కావడంతో ఆయన తీవ్రంగా గాయపడి, ముఖ్యంగా ముక్కుపై బలమైన గాయం కావడంతో హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందారు. అనంతరం ఆయన స్వగ్రామమైన కాలూరు గ్రామానికి వచ్చారు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , కొప్పునూరు బీచ్పల్లి యాదవ్, చిన్నంబావి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, లక్ష్మీపల్లి మాజీ జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్, కాలూరు తేజ రెడ్డి వడ్డేమాన్, బిచ్చన్న తదితర నాయకులు కాలూరుకు వెళ్లి నారాయణ



రెడ్డి గారిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీ.ఓ. 98 సమస్యపై కూడా చర్చించగా, సమస్య పరిష్కారానికి త్వరలోనే న్యాయం జరుగుతుందని నాయకులు హామీ ఇచ్చారు. గ్రామస్తులు నాయకుల పరామర్శను అభినందించారు.

# మహాత్ముని విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



గాంధీ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

-ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ

**కల్వకుర్తి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని వెంటనే మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బచ్చు రామకృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జూలూరు రమేష్ బాబు లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో సమావేశమై అక్కడినుండి ఆర్డీవో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. బానిసత్వంలో మగ్గుతున్న దేశ పౌరులకు స్వేచ్ఛ వాయువులు అందించేందుకు స్వతంత్ర పోరాటం జరిపి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. అందరి కోసం పనిచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. రమేష్ బాబు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం బాధాకరమన్నారు. ప్రభుత్వం అక్టోబర్ రెండవ తేదీ వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో జనార్దన్ రెడ్డికి ఆర్యవైశ్య మహాసభ నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా దోషులను కఠినంగా శిక్షించాలని,



విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణ సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప శీను, అదనపు కార్యదర్శిచిగుళ్ల పల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి రాజయ్య, వెల్దండ శాఖ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, వంగూరు శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, చారకొండ కార్యదర్శి పరమేష్, డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బీచనీ బాలకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరు విరేష్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు కృష్ణయ్య నాయకులు గందె రవి, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, కంది ప్రవీణ్, మా చిట్టి అశోక్, నారాయణ రాజు, గుబ్బ కిషన్, కల్వ ఆంజనేయులు, సంబు తరుణ్, అప్పాయిపల్లి శ్రీనివాస్, ఆకుతోట రవికుమార్, గోవింద శ్రీనివాస్, సామల నరసింహ, జూలూరు ప్రకాష్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కిరాణం అసోసియేషన్, డిగార్డిగేటర్స్ అసోసియేషన్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆందోళనకు మద్దతు మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం పై ఆర్యవైశ్య పట్టణ, మండల, డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్, బిజెపి నాయకులు మద్దతు ప్రకటించి ఆర్డీవో కార్యాలయం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రేష్మా బేగం, బిజెపి పట్టణ అధ్యక్షుడు బాబీ దేవ్, జిల్లా నాయకులు రవి గౌడ్, శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్ తదితరులు మద్దతు ప్రకటించడంతోపాటు విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మార్చాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ ఘనంగా జయంతి వేడుకలు



**కల్వకుర్తి,ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సామాజిక రాజకీయ విప్లవ వీరుడు ఆనాటి అలుపెరుగని పోరాటం చేసి పీడిత వర్గాల వీరత్వానికి ప్రతికగా నిలిచిన సర్వాయి పాపన్న చరిత్ర కు పట్టాభిషేకం జరగాలని కోరుకుంటూ ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, గౌరవ అధ్యక్షులు లాల్కోట లక్ష్మయ్య గౌడ్, కోశాధికారి వెంకటరమణ గౌడ్, మాజీ అధ్యక్షులు రామచంద్రయ్య గౌడ్, మాజీ జనరల్ సెక్రెటరీ రామచంద్రయ్య గౌడ్, గౌడ సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు, యువజన సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసం విరోచిత పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**అమ్మాయి పల్లి గ్రామంలో**



**చిన్నంబావి, మండలం ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** పేద ప్రజల కోసం విరోచితంగా పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను చిన్నంబావి మండలం పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గౌడ్ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బ నరసింహ గౌడ్, పార్థసారథి గౌడ్ సమన్వయంతో నిర్వహించారు. ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పబ్బ నరసింహ గౌడ్ మాట్లాడుతూ "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేద ప్రజల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడిన గొప్ప వీరుడు. ఆయన జీవితం సమాజానికి ఆదర్శప్రదం", అని అన్నారు. తరువాత పార్థసారథి గౌడ్ మాట్లాడుతూ "బడుగు, బలహీన వర్గాలపై జరిగిన అన్యాయాలకు ప్రతిఘటించి నిజమైన ప్రజానాయకుడిగా నిలిచిన మహనీయుడు సర్దార్ పాపన్న. ఆయన పోరాటం నేటికీ అన్ని తరాలకు స్ఫూర్తినిస్తుంది", అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు, స్థానిక బహుజన నాయకులు, సహోదరులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# మద్దూర్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఆగస్టు:** 18నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో సోమవారం రోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొడంగల్ తాలూకా గౌడ సంఘం అధ్యక్షులు వీరేష్ గౌడ్,మరియు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బహుజన తొలి రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. సామాన్యుడిగా జన్మించి ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అన్నారు. పాపన్న తెలంగాణలో అనేక కోటలను నిర్మించి ఢిల్లీ సుల్తానులను, ఎదిరించారు. మరియు తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు. బహుజన రాజుగా చరిత్ర లోకి ఎక్కిన సర్దార్ పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండలం ఉపాధ్యక్షుడు దేవేందర్ గౌడ్, సంజీవ్ గౌడ్, వెంకట్రాములు గౌడ్,నరసింహులు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పాపయ్య గౌడ్, నాగేష్ గౌడ్ ,గుగ్గిల వెంకటేష్ గౌడ్, దొరపల్లి విఠలయ్య గౌడ్, రాములు గౌడ్, సాయప్ప గౌడ్, మాధవ్ గౌడ్, అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి

**అప్పన్నపల్లి, జాలి హిల్స్ బాలానగర్ ఫ్లైఓవర్స్‌లో వర్ష ప్రభావిత రహదారులను**

**జిల్లా ఎస్పీ డి. జానకి**



**మహబూబ్ నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఆగస్టు 18:** జిల్లాలో వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం నాడు అప్పన్నపల్లి ఫ్లై ఓవర్ పై వర్షాల కారణంగా రోడ్డు మీద గుంతలు పడి ట్రాఫిక్ అంతరాయం జరుగుతున్నందున జిల్లా ఎస్పీ డి జానకి స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జాలీ హిల్స్ టర్నింగ్ పాయింట్ దగ్గర వర్షాల కారణంగా గుట్ట పైనుంచి వచ్చిన వర్షపు నీరు ఎక్కువగా రావడం వల్ల రోడ్డుకు అనుకొని వరద నీరు పారడం వల్ల రోడ్డు కోతకు గురైంది అక్కడవున్న రోడ్డు కాంట్రాక్టర్ తో మాట్లాడి వర్షపు నీరు వచ్చే ప్రాంతాలను పరిశీలించి దానికి అనుగుణంగా తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేయాలని తెలిపారు. బాలానగర్ ఫ్లైవర్ పనులను పరిశీలించి వర్షాల కారణంగా సర్వీస్ రోడ్లపై ఇరువైపుల ఏర్పడిన గుంతలను పడి ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నందున తక్షణమే మరమ్మత్తు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు తెలిపారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. 1.వర్షానికి తడిసిన విద్యుత్ స్థంబాలను, గోడలను తాకరాదు, వాటికి కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉంది. 2.ఇనుప వైర్లపై బట్టలు ఆరబెట్టరాదు. 3.ఇంటి పైకప్పు ఇనుప రేకులను తాకరాదు. 4.శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, మట్టీ గోడల ఇండ్లలో ఉండరాదు. 5.రైతులు బావులు, బోర్ల వద్ద స్టార్టర్ బాక్స్‌లు, ఫ్యూజ్ బాక్స్‌లను తాకరాదు. 6.వరద నీటితో చెరువులు నిండిపోవడం వల్ల చెరువు కట్టలు తెగిపోవచ్చు. అప్రమత్తంగా ఉండండి. 7.చిన్నపిల్లలు, ఈత రాని వారు చెరువుల్లో ఈతకు లేదా చేపల వేటకు వెళ్ళరాదు. 8.వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలి. వర్షం వల్ల రహదారులు దెబ్బతిన్న గుంతలు ప్రమాదకరంగా మారవచ్చు. 9.డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ తెరిచి ఉండే అవకాశం ఉంది, జాగ్రత్తగా నడవండి. 10.వర్షాల కారణంగా కల్వర్టులు, చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తే వాహనాలతో దాటకండి. 11.అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి. జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ మహబూబ్ నగర్ రూరల్ ఎస్సై విజయ్ కుమార్. జడ్చర్ల టౌన్ ఎస్ఐ మల్లేష్. బాలానగర్ ఎస్సై లెనిన్. ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో కోర్టు ఏర్పాటు చేయుటకు భవనం పరిశీలన..



**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా జ్యోతి** దేవరకద్ర నియోజకవర్గం లో కోర్టు ఏర్పాటు చేయుటకు భవనమును జిల్లా జడ్జి పాపిరెడ్డి పరిశీలించారు. స్థానిక శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి సూచన మేరకు న్యాయమూర్తి కి దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని భవనమును చూపించడం జరిగింది, గతంలో స్థానిక పాత ఎంపీడీఓ కార్యాలయంలో కోర్టు ఏర్పాటుకు పరిశీలన చేయగా అట్టి భవనమునకు మరమ్మతులు చేయుటకు సమయం పడుతున్నదని స్థానిక శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి కోర్ట్ ప్రారంభం ఆలస్యం కాకూడదనే ఉద్దేశం తో మరొక ప్రయివేట్ భవనం లో ఏర్పాటు చేయుటకు నిర్ణయించి విషయాన్నీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి చెప్పటంతో సోమవారం వారు కోర్టు భవనమును పరిశీలించడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా బార్ కౌన్సిల్ అధ్యక్షులు అనంత రెడ్డి, న్యాయవాదులు బాల గంగాధర్ రెడ్డి, దేవరకద్ర బండ కాంత రెడ్డి,రత్నం, రాజ భాస్కర్, ఆర్ ఆర్ మన్యం,చంద్రశేఖర్ మరియు కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఆది హన్మంత్ రెడ్డి, ఫారూక్ అలీ, అంజన్ కుమార్ రెడ్డి,పురుషోత్తం, నరేందర్, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**



**నాగర్ కర్నూల్: టౌన్ - ఆగస్ట్ 18ప్రజా జ్యోతి** భారీవర్షాలు కురుస్తున్న కారణంగా సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలోని ట్యాంక్ బండ్ మరియు నాగనూల్ రోడ్డులో ఉన్న నాగనుల చెరువు అలుగును జిల్లా ఎస్పీ కైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరంతరాయంగా కురుస్తున్న భారి వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండి,ప్రమాదం వచ్చినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వాహన దారులు ప్రయాణం చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని,చిన్న చిన్న బ్రిడ్జిల వద్ద వర్షపు నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో సాహసం చేయవద్దని అన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరికీ జైలు శిక్ష

**అచ్చంపేట ఎస్సై విజయభాస్కర్**

**మరొకరికి ఫైన్**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** డ్రంక్ అండ్ డ్రైవింగ్ లో పట్టుబడిన ముగ్గురిలో ఇద్దరికీ మూడు రోజుల జైలు శిక్ష మరొకరికి 2100 రూపాయలు ఫైన్ వేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు. ఎస్సైవివరాల మేరకు ఇలా ఉన్నాయి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిలో గోవిందు శివ తండ్రి శంకరయ్య గ్రామము రామాజీ పల్లి, అంతటి నిరంజన్ తండ్రి పెద్ద రాములు గ్రామము అచ్చంపేట ఇరువురిని జె ఎఫ్ సి ఎం స్పందన జైలుకు తరలించడం జరిగిందన్నారు. మరొకరికి బాలగోని మల్లేష్ అచ్చంపేట స్థానికుడికి 2100 ఫైన్ వేయడం జరిగిందని ఎస్సై విజయభాస్కర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై విజయభాస్కర్ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే ఎంతటి వారినైనను ఉపక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రుల బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన- వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్...



**వెల్దండ (ప్రజా జ్యోతి) ఆగస్టు 18:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ క్షేత్రస్థాయిలో వరి, మొక్కజొన్న మరియు పత్తి పంటలను పరిశీలించి, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన మరియు పంటలకు సోకే పలు రకాల వ్యాధుల నుండి పంటలను రక్షించుకోవడానికి రైతులకు పలు సూచనలను చేశారు. పంటలకు సోకే వడలు తెగులు తెల్ల దోమ పత్తిలో పిందరాలడం వంటి అనేక సమస్యలకు వాడవలసిన క్రిమిసంహారకాల మోతాదుల గురించి వివరంగా రైతులకు తెలియజేశారు.

# మాసాలుగడుస్తున్న జీతభత్యాలు ఏవి..

= తమ గోడు వినిపించుకునే నాదులెవరు

= తమ సమస్య పరిష్కారానికి మార్గం ఏది




**నాగర్ కర్నూల్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మాసాలు గడుస్తున్నాయి జీతభత్యాలు లేక ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పడుతున్న పాట్లు ఇన్ని అన్ని కావు, నెల నెల రావలసిన జీతాలు 6,7 నెలలు కావస్తున్న కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, సమయానికి అటెండెన్స్ లు పంపియని సంబంధిత అధికారి నిర్లక్ష్యం కారణంగా జీతాలు రాకపోవడంతో, తమ గూడును వెళ్లబుచ్చిన వినిపించుకునే నాధుడు లేక నేడు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అప్పుల కొలిమిలో కొట్టి మిటాడుతున్నామని తమ ఆవేదననువ్యక్తపరిచారు. . ఐతే ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం నెల మొదటి రెండు మూడో తారీకు వారికి జీతాలు క్రమం తప్పకుండా పెద్ద మొత్తంలో జీతాలు చెల్లిస్తున్నారు. అదే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నెలలు గడుస్తున్న జీతాలు చెల్లించకుండా శ్రమ దోపిడి చేస్తున్నారే తప్ప వారికి న్యాయం జరగడం లేదని అవుట్సోర్సింగ్ ఉద్యోగులు తమ ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు. ఇదిలా ఉండగా ఉన్నత చదువులు చదివిన ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోవడంతో కుటుంబ సభ్యులకు భారం కాకూడదని తక్కువ జీతమైనా సరే సమాజంలో హుందాగా బతకాలని ఉద్దేశంతో అవుట్సోర్సింగ్ ఉద్యోగంలో చేరితే నెలలు గడుస్తున్నాయి తప్ప నెల నెల రావాల్సిన జీతాలు రాకపోవడంతో ఎంతో మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమ బాధలను ఎవరు చెప్పుకోవాలో తెలియక నానా ఇబ్బందులు పడుతూ అప్పుల పాలై జీవనం సాగించవలసిన పరిస్థితి దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఔట్సోర్సింగ్ లో నియామకాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్క న్యాయం ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఒక న్యాయమా ఇది ఎంతవరకు సమంజసం అని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. కొంతమంది కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా కూడా జాప్యం జరుగుతుందని వారికి దిశా నిర్దేశం చేసే బాధ్యత ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు లేదా అని ప్రశ్నిస్తున్నారు .ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్పందించి తమ నెలవారి జీతభత్యాలను క్రమం తప్పకుండా అందించి తమను ఆదుకోవాలని లేనియెడల ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు చావే శరణ్యం అవ్వక తప్పదని అవుట్సోర్సింగ్ ఉద్యోగులు కోరుతున్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లాలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి

ఏ ఆపద వచ్చిన లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్-100 లేదా ఇటిక్యాల పోలీస్ స్టేషన్ నెం:9346987198 కు ఫోను చేయండి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 18:** ప్రజలు అప్రమతంగా ఉండాలి గద్వాల జిల్లాలో వర్షాలు ఎక్కువ కురుస్తుండడంతో ఇటిక్యాల మండలం చుట్టు ప్రక్క గ్రామలలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఇటిక్యాల ఎస్ఐ 8712670282 కు సమాచారం అందించగలరు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వర్షాల వల్ల ఏప్రమాదం సంబవించిన వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందించాలని,ఇటిక్యాల ఎస్ఐ కె.రవి తెలిపారు. వర్షాల వల్ల ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని,రహదారుల ఇతర ప్రదేశాలలో ఏ సమస్యా తలెత్తిన వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కృష్ణ నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,గొర్రెలు, పశువులు కాపరులు అటువైపు గానీ వాగులు వంకలు వైపు వెళ్లవద్దు "ప్రజలందరూ కొన్ని" ముఖ్యమైన జాగ్రత్తలు పాటించగలరు. వర్షానికి తడిసిన విద్యుత్ స్థంబాలను,గోడలను తాకరాదు వాటికి కరెంట్ షాక్ వచ్చి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.ఇనుప వైర్ లపై గృహిణి లు బట్టలు ఆరవేయరాదు కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉంటుంది.ఇంటి పై కప్పుగా వేసిన ఇనుప రేకులను తాకరాదు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లు,మట్టి గోడలతో ఉన్న ఇళ్ళలో,ఉండవద్దు అవి ఊహించని విధంగా కూలిపోయి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.రైతులు మీ వ్యవసాయ బావుల వద్ద,బోర్ల వద్ద కరెంట్ పెట్టె ముందు తడిసిన స్టార్టర్ బాక్స్ లను,ఫ్యూజ్ బాక్స్ లను చేతులతో ముట్టుకోరాదు. వరద నీటికి చెరువులు,కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు. చిన్నపిల్లలు మరియు ఈత రానివారు ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి ఈతకు లేదా చేపల వేటకు వెళ్ళరాదు.తల్లిదండ్రులు పిల్లలను బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆగుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. వరదల వలన డ్రైనేజి కాలువల మ్యాన్ హోల్స్ వాటికవే తెరువబడి ఉంటాయి కావున జాగ్రత్త గా ప్రయాణించగలరు. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నపుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయకండి అవసరమైతేనే ప్రయాణాలు చేయాలి. అని ఇటుకల ఎస్సై కే.రవి తెలపడం జరిగింది.

## పోలీస్ ప్రజావాణిలో 12 వినతులు



**నాగర్ కర్నూల్ : 18 ఆగస్ట్ ప్రజా జ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి వారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 12 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు .భూతగాదా గురించి 05,ఇతర ఫిర్యాదులు 02, భార్యాభర్తల ఫిర్యాదులు 02, ఇరు వర్గాల మధ్య గొడవలకు సంబందించి 03 వినతులు వచ్చాయని అధికారులుతెలిపారు.

## ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ భూత్పూర్ మండలం లో గోపన్న పల్లి హామ్లెట్ గ్రామం, పోతుల మడుగు గ్రామం మధ్యలోవరద నీరు ప్రవహించడం తో గోపన్న పల్లి గ్రామం రాక పోకలకు స్తంభించిన నేపథ్యం లో కలెక్టర్ వరద నీటిని పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థులు మాట్లాడుతూ ప్రతిసారి వర్షాల వల్ల వరదలు రావడం ఇబ్బందిగా ఉంది అని రెండు ఊర్లకు రాకపోకలు ఇబ్బంది అవుతున్నావని తెలిపారు. మీరు మాత్రం జాగ్రత్తగా ఉండండి అని కలెక్టర్ గ్రామస్తులకు సూచించారు. బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిదంగా దివిటిపల్లి గ్రామ పరిధిలో అమర్ రాజా కంపెనీ వద్ద తెగిన రోడ్డును మరమ్మతులు పరిశీలించారు. దివిటిపల్లి చెరువు ను పరిశీలించి సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎం.పి.డి.ఓ, తహాశీల్దార్ తదితరులు పాల్గొన్నారు

## దేవాలయంలో కొనసాగుతున్న అఖండ భజన..



**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్ప య స్వామి ఆలయంలో శ్రావణమాసంలో ఆఖరి సోమవారం సందర్భంగా రాత్రి అఖండ భజన జోరుగా కొనసాగినది. స్వామివారికి ఆలయంలో అర్చకులు నాగరాజు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. భజన బృందం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉత్సవాలలో డిజే లకు అనుమతి లేదు:



జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు18:**గణేష్ ఉత్సవాలు,ఇతర మత పరమైన పండగల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు.సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం నారాయణపేట జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మతపరమైన పండుగలు ఊరేగింపుల సమయంలో డిజె సౌండ్ సిస్టమ్స్/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ మరియు బాణసంచా వాడకం పెద్ద శబ్ద కాలుష్యం వచ్చే సిస్టంలను మక్తల్ లో నిషేధించడమైనదని ఉత్సాహ కమిటీ సభ్యులకు ఎస్పీ తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.సోమవారం రోజు మక్తల్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మక్తల్, మాగనూరు, కృష్ణ మండలాలలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, హిందూ మత పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ... మక్తల్ సర్కిల్ పరిధిలో అధిక శబ్దం వచ్చే డీజే సౌండ్ సిస్టంల వల్ల పెద్దవారికి ముఖ్యంగా వృద్ధులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు,చిన్న పిల్లలకు, ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి హానికరం కావడంతోపాటు శబ్ద కాలుష్య చట్టాల ఉల్లంఘన మరియు సంప్రదాయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడానికి జిల్లాలో డీజే లను నిషేధిస్తున్నట్టు తెలిపారు.రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా మరియు ఇతర మతపరమైన పండుగలకు డీజేలకు అనుమతి లేదని ముందస్తు డీజేలను ఎవరు బుక్ చేసుకోరాదని, ఒక వేళ డీజే లను ఎవరైనా పెడితే సీజ్ చేసి మండపం యొక్క ఆర్గనైజర్స్ పై కేసు నమోదు చేసి, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు.డిజెల నిషేధానికి సంబంధించిన ఆర్డిఓ ఆర్డర్ కాపీలను ఉత్సవ కమిటీ సభ్యులకు అందించడం జరిగింది అని ఉత్సవాలలో డీజేలకు బదులుగా చిన్న సౌండ్ బాక్సులను, సాంప్రదాయ నృత్యాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఎస్పీ గారు సూచించారు. గణేష్ మండపాల వద్ద, ప్రధాన వీధుల్లో ఫ్లాగ్స్, రిబ్బన్స్ ఏర్పాటు చేసుకునేటప్పుడు ఇతరులకు ఇబ్బంది లేకుండా చేసుకొని పండగ ముగిసిన తర్వాత తాము ఏర్పాటు చేసుకున్న వాటిని వారే తీయాలని ఎస్పీ తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న లోకల్ పోలీసులను సంప్రదించి జెండాలను కట్టుకోని, తియ్యాలని, ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని ఎస్పీ గారు తెలిపారు.గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారికి ఎస్పీ పలు సూచనలు చేశారు.

**గణేష్ మంటపాల నిర్వాహకులు ఆన్లైన్ అనుమతి తప్పనిసరి:ఎస్పీ**

గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీస్ శాఖ వారు రూపొందించిన పోలీసు పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి అని పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారా అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని ఆ తర్వాతనే వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. గణేష్ మండపాల దగ్గర పూర్తి బాధ్యత మండప నిర్వహకులదేనని, రోడ్డుపైన ప్రజలకు ఇబ్బందులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని, గణేష్ మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలని, మండపాల వద్ద, శోభయాత్రలో డీజెలకు అనుమతి లేదని, ప్రతి మండపం వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని అవి జిల్లా అధికారులు పోలీస్ సిబ్బంది తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 24 గంటలు ఒక వాలంటీర్ మండపం వద్ద ఉండే విధంగా చూసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలు గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్,ఎసై లు భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, ఎస్ ఎమ్ నవీద్, మక్తల్ సర్కిల్ పరిధిలోని ఉత్సవ కమిటీ ఆర్గనైజర్స్, హిందూ మత పెద్దలు,తది తరులు పాల్గొన్నారు.

## రామాంతాపూర్ ఘటన బాధితులకు అండగా ఉంటామన్న ప్రభుత్వం

**హైదరాబాద్ :** నగరంలోని రామాంతాపూర్‌లో కృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకల్లో కరెంట్ షాక్ కొట్టి చనిపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతుల సంఖ్య ఆరుకు చేరుకుంది. రథానికి కరెంట్ తీగలు తగిలి విద్యుత్ షాక్‌తో చనిపోయిన వారి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. రామాంతాపూర్ ఘటనలో మృతుల కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం గాంధీ ఆసుపత్రికి వెళ్లిన శ్రీధర్ బాబు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబాలకు అండగా ఉంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. రామంతాపూర్ ప్రాంతంలో జరిగిన విద్యుత్ షాక్ ఘటనపై రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ స్పందించారు. సోమవారం ఉదయం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. సీఎండీ ముషారఫ్ స్థానికులతో మాట్లాడి, ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు సేకరించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన, అక్కడి పరిస్థితులు చూసి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. “ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమే. చాలా రోజులుగా విద్యుత్ వైర్లు అస్తవ్యస్తంగా, ఎలక్ట్రిక్ పోల్స్ హఠాత్తుగా పడిపోతున్నాయని ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదులు చేశాం. కానీ ఎవరూ పట్టించుకోలేదు.

## ఎమ్మెల్యే హౌస్ అరెస్ట్

**అదిలాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబుని ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు పోలీసులు. మరోపక్క జిల్లాలోనీ బీజేపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. కాగజ్ నగర్ లో పలువురిని అరెస్టు చేసి కేరమెరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిర్పూర్ నియోజకవర్గంలోని పోడు భూములు సాగు చేసే రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రశ్నించే గొంతును ప్రజలకు మద్దతుగా నేడు కాగజ్ నగర్ అటవీ డివిజన్ కార్యాలయం ముట్టడికి ఎమ్మెల్యే హరీష్ బాబు పిలుపునివ్వడంతో నేడు సోమవారం ఉదయం 5 గంటలకు అరెస్ట్ చేసి కెరమెరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇలా అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని బిజెపి నాయకులు అన్నారు. అరెస్టైన వారిలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు దోని శ్రీశైలం, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యక్రమ కోఆర్డినేటర్ గోలెం వెంకటేశం, బిజెపి సీనియర్ నాయకులు బిజెపి సీనియర్ నాయకులు సిందం శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి సమీర్ గుప్తా జిల్లా కౌన్సిల్ సభ్యులు వికాస్ గారామి పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్ తదితరులు ఉన్నారు.కాగజ్‌నగర్ అటవిశాఖ కార్యాలయం ముట్టడికి బీజేపి పిలుపు నివ్వడంతో పోలీసులు సోమవారం తెల్లవారుజాము నుంచే పోలీసులు బీజేపి నేతలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబును హౌజ్ అరెస్ట్ చేశారు. కాగజ్‌నగర్ నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ముట్టడికి వస్తున్న మహిళలు, యువకులు, గ్రామస్తులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫారెస్ట్ అధికారులు చేసే దమనకాండకు ఎమ్మెల్సీ దండే విఠల్ వత్తాసు పలుకుతూ బీజేపి నేతలను అరెస్ట్ చేయించడం తీవ్రంగా ఖండించారు ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు. ఎమ్మెల్సీ దండే విఠల్ ఒకసారి ఇటుకలపహాడ్ గ్రామానికి వెళ్లి చూడండి, ప్రజలు మీపై ఎంత ఆగ్రహంగా ఉన్నారో తెలుస్తుంది. వారికి నిలువనీడ లేక, బతుకు దేరువు కష్టమై గ్రామాన్ని వదిలే పరిస్థితి నెలకొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పోడు పట్టాలు ఇస్తామని చెప్పలేదా?” అని ప్రశ్నించారు. అలాగే, “జీవో నెం.49 తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. దీనిపై కాంగ్రెస్ నేతలు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు. రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు రాంచందర్ కి ఇక్కడి పరిస్థితులు వివరించామని వారి అనుమతితో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఇటుకలపహాడ్ సమస్యలను పరిష్కరించామని చెబుతున్న అధికారులపై మండిపడుతూ ? “అక్కడ మూడు వందల కుటుంబాలు జీవనోపాధి కోల్పోయాయి. ఊరు వదిలి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. అటవిశాఖ అధికారులు అత్యుత్సాహంగా ప్రదర్శిస్తున్నారు. పోడు రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఆందోళనలు కొనసాగిస్తాం” అని ప్రకటించారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసన తెలపడం హక్కు. కానీ ప్రజలను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం అన్యాయం అని తీవ్రంగా విమర్శించారు.

## జాతీయ జెండాను అవమానించిన మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్‌ను సస్పెండ్ చేయాలి

**మొయినాబాద్ :** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు వార్డులో జాతీయ జెండాను అవమానపరచడాన్ని బిజెపి నాయకులు తీవ్రంగా ఖండిచారు. దీనికి కారణమైన మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కాజా మోహిన్దిన్ వెంటనే సస్పెండ్ చేయాలని మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నాకు దిగారు. కమిషనర్ డౌన్ డౌన్ భారత దేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే, ఏక్ దో తీన్ చార్ కమిషనర్ ను లాత్ మార్ , అంటూ నినాదాలు చేసారు. బీజేపీ నేతలు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే అన్నా రు. ప్రభుత్వ అధికారిగా పని చేస్తూ జాతీయ జెండాను అవమానపరచడం చాలా సిగ్గుచేటు. బాధాకరమైన విషయమని